క్లుప్తంగా

పది ఫలితాల్లో గురురాజ ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): పదవ తరగతి ఫలితాల్లో నంద్యాలకు చెందిన గురురాజ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని చైర్మన్ దస్తగిరిరెడ్డి, డైరెక్టర్ షేక్షావలిరెడ్డి సోమవారం తెలిపారు. విద్యార్థులు జోషిత 594, ఎం.హర్షిత 594, డి.పల్లవి 593, ఎం.రష్మి 593 వీరితో పాటు 592, 590, 589, 588, 587, 586, 585, వరుసగా అత్యధిక మార్కులు సాధించారన్నారు. 550 మార్కులు 97మంది, 500మార్కులు 214మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు.

వలంటీర్ల రాజీనామా

డోర్నిపాడు: స్థానిక సచివాలయం-1లో తొమ్మిది మంది, సచివాలయం-2లో ఇద్దరు, డబ్ల్యూ గోవిందెన్నెలో 14 మంది, గుండుపాపలలో ఆరుగురు వలంటీర్లు సోమవారం రాజీనామా చేసి పత్రాలను ఎంపీడీఓ సుబ్బారెడ్డికి అందజేశారు.

చాగలమర్రి: మండలంలో మరో 20 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా సచివాలయాలకు పంపామని ఎంపీడీఓ సుర్యనారాయణ రెడ్డి తెలిపారు.

శిరివెళ్ల: మండలంలో గ్రామ సచివాలయాల వలంటీర్ల రాజీనామాల పర్వం కొనసాగుతుంది. సోమవారం గుంప్రమాన్‌దిన్నె గ్రామ సచివాలయంలొని 10 మంది రాజీనామా చేసి పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు.

నంద్యాల(అర్బన్): మండలంలోని పోలూరు, పులిమద్ది, కొత్తపల్లె గ్రామాలకు చెందిన 32మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

రుద్రవరం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 31 మంది వలంటీర్లు సోమవారం రాజీనామ చేశారు. చిత్రేనిపల్లె-4,నర్సాపురం-1,ఎర్రగుడిదిన్నె-4,రు ద్రవరం-7,ఆర్.నాగులవరం-9,ఎల్లావత్తుల-6 మంది తమ రాజీనామ పత్రాలను ఎంపీడీఓ రామచంద్రకు సమర్పించారు.

అక్రమ మద్యం నిల్వలపై ఉక్కుపాదం



మాట్లాడుతున్న ఎస్పీ రఘువీర్ రెడ్డి

బొమ్మలసత్రం: ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి సూచించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జిల్లా సెబ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా చెక్‌పోస్టుల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే జిల్లాలోకి అనుమతించాలన్నారు. అడిషనల్ ఎస్పీ ప్రవీణ్‌కుమార్, సెబ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ, సీఐ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

ఆకతాయిలకు జైలు శిక్ష

నంద్యాల(వ్యవసాయం): మహానంది మండలానికి చెందిన ముగ్గురు ఆకతాయిలకు సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి సోమవారం జైలు శిక్ష ఖరారు చేసినట్లు మహానంది పోలీసులు తెలిపారు. వివరాలు.. బొల్లవరం గ్రామానికి చెందిన గూండా మధు, పలుకూరు గ్రామానికి చెందిన జీమాన్ మధు, తమ్మడపల్లె గ్రామానికి చెందిన బత్తిని అశోక్‌కుమార్ తమ్మడపల్లె టర్నింగ్ వద్ద దారిలో వెళ్లే వారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంతో మహానంది పోలీసులు వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి ఒక్కొక్కరికి ఏడు రోజులు జైలు శిక్ష ఖరారు చేసినట్లు పోలీసులు వివరించారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నంద్యాల(సిటీ): ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు మధు బొట్ట యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నంద్యాల, కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాల అభ్యర్థులకు రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో బీ ఫాంలు అందజేశారు.

ఘనంగా ధరిత్రీ దినోత్సవం

నంద్యాల(న్యూటౌన్): స్థానిక వైఎస్సార్ నగర్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌కార్ప్స్ ఆధ్వర్యంలో డీఈఓ సుధాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎన్‌సీసీ సమన్వయకర్త చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో సోమవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సైన్స్‌అధికారి సుందర్‌రావు, లక్ష్మీనారాయణ, సైన్స్ కో ఆర్డినేటర్ కేవీ సుబ్బారెడ్డి, శీను, ప్రిన్సిపాల్ హెప్సిబా, రమాదేవి పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

ఆళ్లగడ్డ: ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఓటరు చేతిలోనే ఉందని ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి అన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం అహోబిలంలో డీఎస్పీ షర్ఫుద్దీన్‌తో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.సీఐ హనమంతనాయక్, తహసీల్దార్ నజీర్ అహమ్మద్ ఉన్నారు.

నీటి ఎద్దడిపై అప్రమత్తంగా ఉండాలి

ఉయ్యాలవాడ : నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ రఘురాం సోమవారం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కుందూ నదిలో నీటి సరఫరా ఆగిపోయిందని 14 గ్రామాల కార్యదర్శులు అధికారుల దృష్టికి తెచ్చారు. పది రోజుల్లో సమస్య తీవ్రంగా మారనుందన్నారు.

ఎన్ని పార్టీలు ఏకమైనా.. జగన్ వెంటే జనం



చాగలమర్రి 18వ వార్డు ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న గంగుల బిజేంద్రారెడ్డి

చాగలమర్రి: సార్వత్రిక ఎన్నికలలో ఎన్ని పార్టీలు ఏకమైనా, జనం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని ఆళ్లగడ్డ అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 18వ వార్డు పరిధిలోని కోవెల కుంట్ల స్వామి దర్గా నుంచి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని జేసీఎస్ కో-ఆర్డినేటర్ షేక్ బాబు లాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్‌బాషా, ఎంపీపీ వీరభద్రుడు, వైస్ ఎంపీపీ ముల్లా రఫీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థిక, సాంఘిక పరిపుష్టి పొందారన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబునాయుడుతో పాటు స్థానిక నాయకురాలు భూమా అఖిలప్రియ ప్రాణ భయంతో పొరుగు రాష్ట్రమైన తెలంగాణాలో తలదాచుకున్నారని, అలాంటి వారు మళ్లీ ఎన్నికలు సమీపించటంతో తమను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం హాస్యాస్పదమన్నారు. వీరు ప్రజలకు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. దస్తగిరి, డాక్టర్ రమేష్‌రెడ్డి, జి.గణేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరమణ, ముల్లా షబ్బీర్ అహ్మద్, నాయబ్‌రసూల్, ఖాజాహుసేన్, సర్పంచ్ గోవిందయ్య, ఉప సర్పంచ్ షేక్.మహమ్మద్ సోహెల్, జగదీశ్వరరెడ్డి, ఇబ్రహీం, స్వామిరెడ్డి, రమణారెడ్డి, మల్లారెడ్డి, జ్యోతీశ్వరరెడ్డి, వి.షరీఫ్, బురాందీన్, పగిడాల బాబు, మన్సూర్, వి.రఫీ, రాచమడుగు రమణ పాల్గొన్నారు.



గోస్పాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

వైఎస్సార్‌సీపీతోనే బంగారు భవిష్యత్

నంద్యాల(సిటీ): నంద్యాల నియోజకవర్గ బంగారు భవిష్యత్తు వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 34వ వార్డు వీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్, నంద్యాల క్లస్టర్ అధ్యక్షుడు జాకీర్ హుసేన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపామన్నారు. మరో అవకాశం ఇస్తే మీ అందరికోసం అహర్నిశలు పనిచేస్తానని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర డైరెక్టర్లు సునీత అమృతరాజ్, చంద్రశేఖర్, శశికళరెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఎస్‌ఎండీ రఫీ, కో ఆప్షన్ సభ్యురాలు శోభారాణి, నాయకులు రత్నబాబు చౌదరి, జేసీఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, దేవనగర్ బాషా, కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్, నాయకులు రంగస్వామి, షబ్బీర్, కృష్ణారెడ్డి, రంగస్వామి, శివాజీ, అలీషా, ఆకుమల్ల రహీం, సత్యం పాల్గొన్నారు.

గోస్పాడు: పేదల అభ్యున్నతిని కాంక్షిస్తూ సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గోస్పాడులో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏపీ ఎస్‌ఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ ముక్కమల్ల ప్రహ్లాద రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమాన్, వైస్ ఎంపీపీ అధ్యక్షుడు రాజు, నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బొబ్బిటి దామోదర్ రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



చిన్నకంబలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గంగుల మనోహర్‌రెడ్డి

రుద్రవరం: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని మరోసారి గెలిపించాలని పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. చిన్నకంబలూరులో సోమవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి,మదార్‌సాహెబ్,కాంతారెడ్డి,వినోద్,డేగాని వెంకటేష్,బాలీశ్వర్ రెడ్డి,గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు.

ఫేక్ కాల్స్‌తో మోసపోవద్దు

నంద్యాల(సిటీ): పట్టణంలో వ్యాపారులు ఫేక్ కాల్స్‌తో మోసపోవద్దని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం పట్టణంలోని పలు దుకాణాలకు 6305468441 నంబరు నుంచి ఫేక్ కాల్స్ చేసి తమ దుకాణాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ రుసుము 9998887397 నెంబర్‌కు ఫోన్ పే చేయమని కాల్స్ వచ్చినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్‌లకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. దుకాణాల యజమానులు సంబంధిత సచివాలయ శానిటేషన్ ఎన్విరాన్ మెంట్ సెక్రటరీల ద్వారా రెన్యువల్ చేసుకుని ట్రేడ్ లైసెన్స్ పొందాలని సూచించారు.

అధ్యాపకులకు శిక్షణ

నంద్యాల(న్యూటౌన్): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కమిషనర్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు శిక్షణలో భాగంగా సింగిల్ మేజర్ సిస్టమ్ ద్వారా ఎకనామిక్స్ సబ్జెక్టుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ ఎకనామిక్స్ అధ్యాపకులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఢిల్లీలో ప్రత్యక్ష శిక్షణ పొందిన డాక్టర్ జి.విజయలక్ష్మిదేవి, లక్ష్మినర్సమ్మ, బాలనరసింహుడు రీసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరిస్తున్నారు. కర్నూలు, కడప జిల్లాల నుంచి 22 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



గౌస్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవి

నంద్యాల(సిటీ): జనసేన శ్రేణులు విశ్వనాథ్ ఆధ్వర్యంలో 200 మంది శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. చిన్న మదార్, హుస్సేన్, షాషావలి, పుల్లయ్య పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): నంద్యాల టీడీపీ అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్ అనుచరులు సోహెల్ రాణా, మహబూబ్‌బాషాతో పాటు 300 మంది టీడీపీ కార్యకర్తలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు గన్నికరీం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే 3వ వార్డు మాజీ కౌన్సిలర్ గౌస్ టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. నంద్యాల(వ్యవసాయం): రెండు రోజుల క్రితం టీడీపీ నాయకుల ఒత్తిడితో ఆ పార్టీలో చేరిన పట్టణానికి చెందిన 1వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సోమవారం తిరిగి సొంత గూటికి చేరారు.

మహిళాభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

బొమ్మలసత్రం: మహిళాభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపిద్దామని నాగిని రెడ్డి కోరారు. సోమవారం స్థానిక 9, 28వ వార్డుల్లో కౌన్సిలర్ దండె నాగమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా శిల్పారవి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దండె బొజ్జయ్య, శ్రీను, పడకండ్ల సుబ్రహ్మణ్యం, అన్వర్, అమీర్, మాబాషా పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పాతూరు వీధిలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ రత్నాకర్, భాస్కర్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

సంక్షేమాభివృద్ధికి ఓటేద్దాం

డోర్నిపాడు: గత ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిందని గంగుల అవంతికా రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ ప్రసిడెంట్ భూమా చెంచిరెడ్డి, బత్తులనాగేశ్వరరావు, కాకర్ల వెంకటమోహన నాయుడు, శివారెడ్డి నాయకులు కర్నాటి కృష్ణారెడ్డి,జాకీర్ బాషా,శాంతయ్య,ప్రతాప్‌రెడ్డి,డీలర్ పెద్దన్న,చిన్న మద్దిలేటి,శివ ప్రసాద్,రఫి, కరీముల్లా, సర్పంచులు మాధవిలత,శివరామిరెడ్డి,ఉప సర్పంచు మహేష్ ఉన్నారు.



ఆళ్లగడ్డలో ప్రచారం చేస్తున్న ఎస్వీ జగన్

సర్కారు బడి సత్తా

- 'పది' ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- డబ్ల్యూ కొత్తపల్లె, గోవిందపల్లె, వీరారెడ్డిపల్లె, శిరివెళ్ల కస్తూర్బాలో వంద శాతం ఉత్తీర్ణత



సానియా నాగశ్వేత తేజస్విని



ప్రవీణ్‌కుమార్ వైష్ణవి వెంకటభానుప్రసాద్



రుక్సానా పావని కుల్లాయమ్మ



ప్రకాశ్ వాసు మాధవీ



సలీమ హేమలత చైతన్య జ్యోతి



రాకేష్ మనీషా షాజిదా



ఉష



కె.హర్షియా



ఎమ్.మల్లీశ్వరి

ఆళ్లగడ్డ: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించి సత్తా చాటారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ, ఏపీ మోడల్ స్కూల్స్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలల్లోని విద్యార్థులు పలువురు 500కు పైగా సాధించి ఔరా అనిపించారు. మండలంలో 19 ప్రభుత్వ రంగ విద్యా సంస్థల్లోని 831 మంది విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయగా 696 మంది ఉత్తీర్ణ సాధించడంతో మొత్తం 83.8 శాతం ఫలితాలు వచ్చాయి. స్థానిక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని జోత్స్న 589 మార్కులు సాధించగా, అదే పాఠశాలకు చెందిన సమీర 583, తేజస్విని 579 మార్కులు సాధించి సత్తా చాటారు. 21 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించగా..విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

డోర్నిపాడు: పది ఫలితాల్లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 132 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 115 మంది ఉత్తీర్ణులై 87శాతం ఫలితాలు సాధించారు. వారిలో 9 మంది 500కు పైగా మార్కులు సాధించారు. ప్రవీణ్‌కుమార్ (544), వైష్ణవి (538), వెంకటభానుప్రసాద్ (535), రుక్సాన (519), పావని(518), కుల్లాయమ్మ (509), ప్రకాశ్ (506), వాసు (506), మాధవీ (500), సలీమ (518)మార్కులు సాధించారు. డబ్ల్యూ కొత్తపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో 25 మందికి 25 మంది విద్యార్థులు పాసయ్యారు. హేమలత అనే విద్యార్థిని 469 మార్కులు తెచ్చుకుంది. భాగ్యనగరం ఉన్నత పాఠశాలలో 48 మంది విద్యార్థులకు గాను 46 మంది పాస్ కాగా సలీమ 518 మార్కులు తెచ్చుకుంది. అమ్మిరెడ్డినగరంలోని కస్తూర్బా విద్యాలయంలో 25మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 24 మంది ఉత్తీర్ణులయ్యారు. నందిని 467 మార్కులు సాధించింది. ఎంఈఓ రామచంద్రయ్య, హెచ్ఎంలు శ్రీనివాసరావు, దస్తగిరి, ఆదిలక్ష్మమ్మ, జయమణి విద్యార్థులను అభినందించారు.

గోస్పాడు: దీబగుంట్ల హైస్కూల్‌లో 117మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 112మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 96 శాతం ఫలితాలు సాధించారు. మోడల్ స్కూల్‌లో 93మందికి 92మంది పాస్ అయి 99శాతం ఫలితాలు సాధించారు. యాళ్లూరు హైస్కూల్‌లో 50 మందికి 49మంది పాసై 98శాతం సాధించారు. కేజీబీవీ పాఠశాలలో 39 మంది బాలికలు పరీక్షలు రాయగా 38 మంది పాస్ అయిన 99 శాతం ఫలితాలు సాధించారు. స్థానిక హైస్కూల్‌లో 75మందికి 51మంది పాసై 68శాతం ఫలితాలు సాధించారు. దీబగుంట్ల హైస్కూల్‌లో కాల్వ చైతన్య జ్యోతి 566, యాళ్లూరు హైస్కూల్ విద్యార్థి రాకేష్ 557, గోస్పాడు మోడల్ స్కూల్‌లో మనీషా 555 మార్కులు సాధించినట్లు ఎంఈఓ అబ్దుల్‌కరీం తెలిపారు.

మూడు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత

శిరివెళ్ల: పది ఫలితాల్లో మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలల్లో 3 జెడ్పీ ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. గోవిందపల్లె, వీరారెడ్డిపల్లె ఉన్నత పాఠశాల, కస్తూర్బా వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. గోవిందపల్లెలో 68 మంది, వీరారెడ్డిపల్లెలో 17 మంది, కస్తూర్బాలో 39 మంది పరీక్షలు రాసి ఉత్తీర్ణులయ్యారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 96 మంది పరీక్షలు రాయగా 91 మంది, రాజనగరంలో 30కి 29 మంది, యర్రగుంట్లలో 95కు 79 మంది, మోడల్ స్కూల్‌లో 80 మంది పరీక్షలు రాయగా 75 మంది ఉత్తీర్ణులయ్యారు. యర్రగుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన షాజిదా 573 మార్కులు సాధించింది. రాజనగరంలో మణిచరణ్ 536, కస్తూరిబాలో మధులత 539 , శిరివెళ్ల ఉన్నత పాఠశాలలో నాయక్ ఇర్ఫానా 556, గోవిందపల్లెలో విజయలక్ష్మీ 546, వీరారెడ్డిపల్లెలో రాజసింహ 438, మోడల్ స్కూల్‌లో ఆసిఫ్ 559 మార్కులు సాధించారని ఎంఈఓ శంకర్ ప్రసాదు వివరించారు.

ఉయ్యాలవాడ మండలంలో 87.55 శాతం ఉత్తీర్ణత..

ఉయ్యాలవాడ : సోమవారం వెలువడిన పది ఫలితాల్లో మండలంలో 87.55 శాతం ఉత్తీర్ణత సాధించారు. 7 ప్రభుత్వ పాఠశాలల్లో 265 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 232 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 79 మంది విద్యార్థులు 153 మంది బాలికలే. స్థానిక మోడల్‌స్కూల్ విద్యార్థిని డి.ఉష 564 మార్కులుతో సాధించిందని ఎంఈఓ వీర ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.మోడల్‌స్కూల్‌లో 63 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 61 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎం.మల్లీశ్వరి 553, కె. హర్షియా 542 మార్కులు సాధించారు. హరివరం ఉన్నత పాఠశాలలో 34 మంది పరీక్షలకు హాజరు కాగా 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మాయలూరు ఉన్నత పాఠశాలలో 37 మందికి 28 మంది, బోడెమ్మనూరులో 33 మందికి గాను 30 మంది, కొండుపల్లెలో 34 మందికి 28 మంది, కస్తూర్బాలో 39కి 36 మంది, ఉయ్యాలవాడలో 25 మందికి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎంలు వివరించారు. నంద్యాల(అర్బన్): అయ్యలూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల తెలుగు మీడియం విద్యార్థిని సానియా 541 మార్కులు సాధించింది. మండలంలో 310మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 87శాతంతో 270 మంది ఉత్తీర్ణత సాధించారు. పోలూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని నాగశ్వేత ఇంగ్లిష్ మీడియంలో 539, అయ్యలూరులో ఉర్దూ మీడియం విద్యార్థిని సోనీ 523 మార్కులు సాధించింది.



డబ్ల్యూ కొత్తపల్లెలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



ముబీనా ప్రవీణ స్పందన

చాగలమర్రి: మండలంలో 574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 437 మంది ఉత్తీర్ణత సాధించారు. 76 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ న్యామతుల్లా సోమవారం తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ముబీన 573 మార్కులు సాధించింది. బాలుర ఉన్నత పాఠశాలలో 247 మంది పరీక్షలకు హాజరు కాగా 182 మంది ఉత్తీర్ణులు కాగా.. వారిలో కె.వి.ప్రవీణ 550, సూర్యచరణ్‌రెడ్డి 549, డి.శివరామకృష్ణ 548 మార్కులు సాధించారని హెచ్ఎం ఎం.కోటయ్య తెలిపారు. చింతలచెరువు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన స్నేహలతారెడ్డి 557 మార్కులు సాధించగా, కేజీబీవీ విద్యార్థిని స్పందన 537 మార్కులు సాధించింది.



జెశ్విత మానసలక్ష్మి



గంగ మధు మోహన్

రుద్రవరం: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఆదర్శ పాఠశాలలో జెశ్విత 576 మార్కులు సాధిచించగా..ఎంఈఓ కోటయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థి, తల్లిదండ్రులను అభినందించారు. అలాగే మానస లక్ష్మి 565, గంగ 554, రుద్రవరం ఉన్నత పాఠశాలకు చెందిన మధుమోహన్ 554 మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాల నుంచి 72 మందిలో 71 మంది ఉత్తీర్ణులు కావడంతో పాటు 13 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 93 మంది పరీక్షలు రాయగా 73 మంది, కేజీబీవీలో 41 మందికి గాను 39 మంది,ఎల్లావత్తుల ఉన్నత పాఠశాలలో 58 మందికి 51 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్ఎంలు తెలిపారు.



రుద్రవరంలో విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు